
www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

ఆదివారం 29 జూన్ 2025

## విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003




## పిలిస్తే పలికే నాయకుడు

# పీజేఆర్

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



- పేదవారికి అండగా నిలబడ్డాడు
- పీజేఆర్ ఇల్లు ప్రజల సమస్యలు తీర్చేందుకు జనతా గ్యారేజీలా ఉండేది
- గచ్చిబౌలిలో పీజేఆర్ ఫ్లైఓవర్ ను ప్రారంభించిన సీఎం

**కలంజ్యోతి, హైదరాబాద్**

పిలిస్తే పలికే నాయకుడు పీజేఆర్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన పేదవారికి అండగా నిలబడ్డాడని గుర్తుచేశారు. గచ్చిబౌలి లో పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా.. మూడు ప్రాంతాలుగా విభజించి రాష్ట్ర సమ్మిళిత, సమగ్రాభివృద్ధి సాధించడానికి సంబంధించిన విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9 వ తేదీలోపు విడుదల చేయనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ లోని గచ్చీబౌలి కూడలిలో ఆరు లేన్లతో నిర్మించిన దివంగత పి. జనార్ధన్ రెడ్డి ఫ్లైఓవర్‌ను శనివారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలందరి సహకారం ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఓఆర్ఆర్ లోపలి భాగంలో కోర్ అర్బన్‌గా, ఓఆర్ఆర్ అవతలి నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకు సెమీఅర్బన్‌గా, రీజినల్ రింగ్ రోడ్డు అవతలి భాగంలో గ్రామీణ ప్రాంతంగా విభజించి, ప్రాంతాల వారిగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధితో ముందుకు వెళ్తామన్నారు. ఓఆర్ఆర్ ఆవలివైపున 30 వేల ఎకరాల్లో ప్రపంచ శ్రేణి భారత్ ఫ్యూచర్ సిటీని ప్రతిపాదించినట్లు

మిగతా 2లో




## ఎమర్జెన్సీలో రాజ్యాంగాన్ని ఎందుకు మార్చారు?

### ఉపరాష్ట్రపతి జగదీప్ దంఖర్

**న్యూ ఢిల్లీ:** రాజ్యాంగ పీఠికలో మార్పు సాధ్యం కానప్పటికీ ఎమర్జెన్సీ పరిస్థితుల్లో ఎందుకు మార్చాల్సి వచ్చిందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ కాంగ్రెస్ పార్టీని నిలదీశారు. న్యూఢిల్లీలో పుస్తక విడుదల కార్యక్రమం సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడారు. రాజ్యాంగ ప్రవేశికలో ఎటువంటి మార్పులు చేయలేమని, ఎందుకంటే ఈ పత్రం పెరిగే విత్తనం అని అన్నారు. భారత్ లో తప్ప మరే దేశ రాజ్యాంగ ప్రవేశికలో మార్పు జరగలేదన్నారు. బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం రాసేందుకు ఎంతో కష్టపడ్డారని దానిపై సమగ్ర దృష్టి సారించాలని అన్నారు. రాజ్యాంగంలో సోషలిస్ట్ , లైకిక పదలను సమక్షించాలని ఆర్ ఎస్ ఎస్ ఎందుకు లేవనెత్తిందో అర్థం చేసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితి సమయంలో ఈ పాలు రాజ్యాంగంలో బలవంతంగా చేర్చబడ్డాయని ఇవి అంబేద్కర్ రాజ్యాంగంలో ఎప్పుడూ భాగం కాదన్నారు. 42వ సవరణ ద్వారా ఇవి చేర్చబడ్డాయన్నారు. రాజ్యాంగంపై కాంగ్రెస్ పార్టీ ఉద్దేశ్యపూర్వకంగా దాడి చేసిందని ఉపరాష్ట్రపతి జగదీప్ ధంఖర్ స్పష్టం చేశారు.

కలంజ్యోతి
2
ఆదివారం 29.06.2025 General News



## తహశీల్దార్ కార్యాలయం తనిఖీ

### ఇందిరమ్మ ఇండ్లని పరిశీలించిన...అడిషనల్ కలెక్టర్

**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ బీఎస్.లత శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ భారతి సదస్సుకు సంబంధించిన ఆన్లైన్ ప్రక్రియను,ఫైళ్లను పరిశీలించి, ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని తహసీల్దార్ వసంతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సర్వాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లనీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి,వారిని త్వరలో ఇంటి నిర్మాణం చేసే విధంగా ప్రోత్సహించారు. మండల ఎమ్మార్వో వసంత , ఎంపీడీవో స్వాతి,ఎంపివో ప్రవీణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు న్యాయం చేయాలి

### కలెక్టర్ జితేష్ పాటిల్

**కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** ఉపాధి హామీ కూలీలకు వేతనాల విషయంలో న్యాయం జరిగే విధంగా చూడాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ఐడిఓసి కార్యాలయంలో అన్ని మండలాల ఎంపీడీవోలు మండల ఏఈపీఆర్ లు మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకము ఏపీవోలతో సమీక్షా సమావేశము నిర్వహించుట జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మండలాలలో ఉపాధి హామీ పథకము వేతనదారులకు అధిక వేతనం పొందేందుకు కనీసం రోజుకు 5 నుండి 6 గంటలు పనిచేసేటట్లు చూడాలని సరైన మార్కింగ్ ద్వారా కనీస వేతనం రోజుకు రూ.300లు వచ్చేటట్లు చూడాలని గ్రామ పంచాయితీ భవనాలు అంగన్ వాడీ కేంద్రాలకు స్థలాలు గుర్తించిన వాటిని వెంటనే పని ప్రారంభించాలని స్థలములు గుర్తించని వాటికి వెంటనే గుర్తించాలని ఎంపీడీవోలకు ఆదేశాలు ఆదేశాలు జారి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే వారం రోజుల లోపల ఉపాధి హామీ పథకం షోషల్ ఆడిట్ పేరాలకు సంబంధించిన రిప్లైలు పంపించాలని అలాగే వనమనోత్సవ కార్యక్రమములో మొక్కలు నాటుటకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రతి నర్సరీలలో ఖాళీ సంచులలో ఈత తాటి మొక్కలు పెంచాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఉపాధి హామీ పథకము వేతనదారులకు స్వయం సహాయక సభ్యులను ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన పాలసీల నందు నమోదు చేయించాలని తెలిపారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ విద్యాచందన,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, బి.నాగలక్ష్మి,జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు,జిల్లా పంచాయితీ ఇంజనీరింగ్ అధికారి సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పిలిస్తే పలికే నాయకుడు పీజేఆర్

మొదటిపేజీ తరువాయి

సీఎం వివరించారు. ఇందులో క్రీడలు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ, నాన్‌పొల్యూటెడ్ ఫార్మా రంగాలను అభివృద్ధి పరుస్తామని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో పచ్చదనం కోసం దాదాపు 15 వేల ఎకరాల్లో పార్కులను, మిగతా ప్రాంతంలో మౌలిక సదుపాయాలను కల్పిస్తామన్నారు. వాయు కాలుష్యంతో ఢిల్లీ, విపరీతమైన ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు, వర్షాలొస్తే వరదలతో చెన్నై నగరాలు అతలాకుతమవుతున్న పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకోవలసిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌ను ప్రపంచ శ్రేణి నగరంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో పనిచేస్తున్నామని వివరించారు. నగరంలో కాలుష్యం నివారించాలన్న లక్ష్యంతోనే ఎలక్ట్రిక్ వాహనాలపై రిజిస్ట్రేషన్ పన్నులను పూర్తిగా రద్దు చేశామన్న సీఎం.. జంట నగరాల్లో తిరుగుతున్న 3 వేల ఆర్టీసీ బస్సులను ఓఆర్ఆర్ బయటి ప్రాంతాలకు తరలించామన్నారు. వాటి స్థానంలో వచ్చే ఏడాది లోపు 3 వేల ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు. కాలుష్యాన్ని తగ్గించాలన్న ఉద్దేశంతో అనేక విధాలుగా పని చేస్తున్నామన్నారు. అలాగే నగరంలో చాలా చోట్ల నాలాలు, చెరువులు కబ్జాకు గురయ్యాయని సీఎం తెలిపారు. ఫలితంగా నీరుండాల్సిన చోట అపార్ట్‌మెంట్లు వెలువడంతో నీరు రోడ్లపైకి వస్తోందన్నారు. అందుకే హైడ్రాను తీసుకువచ్చి నాలాలు,




చెరువుల ఆక్రమణలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. అయితే దీన్ని కొందరు రాజకీయం చేసి అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధిలో అందరూ కలిసి రావాలి తప్ప అడ్డుకోవడం ఏంటనీ నిలదీశారు. ఆ మధ్య కాలంలో ఎన్‌కన్వెన్షన్ కూల్చివేసిన సందర్భంగా సినీనటుడు నాగార్జున ముందుకొచ్చి 2 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అప్పగించి చెరువును అభివృద్ధి పరచడానికి సహకరిస్తామని చెప్పారు. కబ్జాలకు గురైన బతుకమ్మ కుంట 6 ఎకరాలను కాపాడగలిగామని సీఎం వెల్లడించారు. జంట నగరాల అభివృద్ధికి దివంగత పీజేఆర్ అందించిన సేవలు ప్రజల్లో చిరస్మరణీయంగా గుర్తుండిపోతాయని సీఎం కొనియాడారు. 1.2 కోట్ల జంట నగరాల ప్రజల దాహార్తి తీరిందంటే అది పీజేఆర్ నాయకత్వంలో జరిగిన పోరాటాల ఫలితమే అన్నారు. అలాంటి పీజేఆర్ పేరును ఫ్లైఓవర్‌కు పెట్టుకోవడం ఎంతో సముచితమన్నారు. ఈ సందర్భంగా ఈ ఫ్లైఓవర్‌కు దివంగత పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం చేసినందుకు వారి కుమార్తె విజయారెడ్డితో పాటు కుటుంబ సభ్యులు సీఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రజా ప్రతినిధులు అనిల్ కుమార్ యాదవ్, అరికెపూడి గాంధీ, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, అద్దంకి దయాకర్, బల్మూరు వెంకట్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లతో పాటు జీహెచ్ఎంసీ కమిషనర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.






# పీవీకి బీజేపీ నివాళి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** భారత మాజీ ప్రధాని, భారతరత్న, బహుభాషా కోవిదుడు శ్రీ పి.వి. నరసింహారావు గారి 104వ జయంతిని పురస్కరించుకొని వంగర గ్రామంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన స్వగృహ సమీపంలో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి, పీవీ కుటుంబ సభ్యుడు పీవీ మదన్ మోహన్ రావుతో కలిసి భారతీయ జనతా పార్టీ నాయకులు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి గౌడ్ మాట్లాడుతూ, 'దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన పీవీ నరసింహారావు గారు ఎప్పటికీ దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారు' అని పేర్కొన్నారు. అలాగే, 'పీవీని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం శతజయంతి సందర్భంగా వంగరలో స్మృతి వనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినా నేటికీ పూర్తిచేయలేదు. ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండు సంవత్సరాలు గడిచినా వనాన్ని పూర్తి చేయకపోవడం బాధాకరం' అని విమర్శించారు. స్మృతి వనాన్ని తక్షణమే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఊసకోయిల కిషన్, నోముల బిక్షపతి, కంకల సదానందం, శనిగరపు ఐలయ్య, బొల్లంపల్లి శ్యామ్, అయితా సాయి తేజ, గాజుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డ మోహన్‌రావు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం

**కలంజ్యోతి, చెన్నారావుపేట :** దొడ్డ మోహన్ రావు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మండలంలోని లింగగిరి గ్రామంలో నిర్వహించిన దాత, పారిశ్రామికవేత్త దొడ్డ మోహన్ రావు సంతాపసభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పెద్ది హాజరై మాట్లాడారు. 'నర్సంపేట ప్రాంత ప్రజలు గర్వపడేలా గొప్ప దాతగా, పారిశ్రామికవేత్తగా ఎదిగిన దొడ్డ మోహన్ రావు జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం. తను పుట్టి పెరిగిన గ్రామా, ప్రాంతా ప్రజల ఆకాంక్షమేరకు ఎన్నో సేవా, అభివృద్ధి కార్యక్రమాలలో దాతగా పాల్గొన్నారు. ఆధ్యాత్మిక, భక్తీ భావాన్ని కలిగించే గొప్ప ఆలయాలను శ్రీచెన్న కేశవ స్వామి ఆలయం, శ్రీరామలింగేశ్వర ఆలయలను నిర్మించి శాశ్వతంగా ఈ ప్రాంత ప్రజల మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోతారు. నియోజకవర్గ ప్రజల వైద్య సేవలకోసం నిర్మించిన మెడికల్ కళాశాలకు 20 ఎకరాల స్థలాన్ని దాతగా అందించినందుకు వారికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను శాసనసభ్యుడిగా నియోజకవర్గంలో చేస్తున్నా అభివృద్ధి కార్యక్రమాలలో దాతగా పాల్గొన్నారు. ఈ గ్రామంలోని చెరువులను మిషన్ కాకతీయ కార్యక్రమంలో భాగంగా దత్తాత తీసుకొని అభివృద్ధి చేశారు. ఎందరో పేద విద్యార్థుల చదువులకోసం ఆర్థిక సహాయం అందించారు. కరోనాతో చనిపోయిన పేద కుటుంబలను ఆదుకున్నారు. దాతగా మోహన్ రావు ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిఉంటాయి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని తెలియజేస్తున్నాను' అని సుదర్శన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.








## రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా
# ధారావత్ కృష్ణనాయక్

**కలంజ్యోతి, భద్రాద్రి కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల వాసి ధారావత్ కృష్ణ నాయక్ ను సేవాలాల్ సేన రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఈనెల 26న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభను సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్యా సంజీవ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో నూతనంగా సేవాలాల్ సేన జాతీయ రాష్ట్ర కమిటీ మరియు అనుబంధ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.దీనిలో భాగంగా సేవాలాల్ సేన రైతు విభాగంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ కృష్ణ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ధారావత్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు హుస్సేన్ నాయక్ మరియు రాష్ట్ర కమిటీ అనుబంధ సంఘాలకు ఈ బాధ్యతలు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వంతో సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని రాష్ట్ర నాయకత్వం సూచన మేరకు అన్ని జిల్లాలలో జిల్లా కమిటీలు ఏర్పాటు చేసి పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్ మహారాజ్ స్వరాజ్ నాయక్,సైదా నాయక్,రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఉత్తమ్ రాథోడ్ నాయక్,బానోతు కిషన్ నాయక్,మంగ్తు మహారాజ్,గణేష్ మహారాజ్, మలోత్ శివా నాయక్, గుగులోత్ చందర్ నాయక్, బట్టు హుస్సేన్ నాయక్, రాంబాబు నాయక్, దేవ్ సింగ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.






# మాదక ద్రవ్య రహిత సమాజానికి కృషిచేయాలి



## నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**కలంజ్యోతి, నిర్మల్ :** మాదక ద్రవ్య రహిత సమాజాన్ని రూపొందించేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శివాజీ చౌక్ లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు సాగింది. అనంతరం అక్కడ నిర్వహించిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, మాదకద్రవ్యాల బారిన పడకుండా యువతను రక్షించటం, వారికి సరైన దిశానిర్దేశం చేయటం ద్వారా దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దవచ్చన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం సమాజాన్ని నాశనం చేస్తోందని, ప్రతి ఒక్కరు వీటి నిర్మూలనకు సైనికుడిలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల తయారీ, నిల్వ, అమ్మకం, వినియోగం చట్టపరంగా నేరమని గుర్తుచేశారు. దీనికి సంబంధించి ఎవరైనా 1908 హెల్ప్‌లైన్ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. గత వారం రోజులుగా "నషా ముక్త భారత్" కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా సాధనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని అందరి సూచనలు, సహకారాలు స్వాగతిస్తామని చెప్పారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో డీఅడిక్షన్ సెంటర్ ద్వారా బాధితులకు వైద్యసహాయం అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల స్థాయిలోనే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఎంతో మంది యువకుల భవిష్యత్తును ఇవి నాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరితో కలిసి కలెక్టర్ మాదకద్రవ్యాల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈఓ పి. రామారావు, ఎక్సైజ్ అధికారి ఎం.ఎ. రజాక్, డిఎంహెచ్ఓ రాజేందర్, డిపిఓ శ్రీనివాస్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, డిఆర్డిఓ నాగవర్ధన్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, సిడిపివోలు నాగలక్ష్మి, నాగమణి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ సుభాష్, ఐకెపి మహిళలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## జనరల్ ఆస్పత్రి ఐసీయూ వార్డులో

# క్యాండీ క్రష్!

- పేద రోగులకు అందని ద్రాక్షలా వైద్యం
- విధులపట్ల వైద్యుల నిర్లక్ష్యం
- క్యూలైన్లో రోగులు ఉన్నప్పటికీ గేమ్‌లో లీనమైన వైద్యురాలు
- కొరవడిన పర్యవేక్షణ

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ జనరల్ ఆస్పత్రిలోని వైద్యులు పేద రోగులకు వైద్యం అందించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. వారిపై అధికారులు తరచు పట్టించుకోకపోవడంతో కిందిస్థాయి వైద్య అధికారుల సైతం తమకేమీ పట్టనట్లు ఎమర్జెన్సీ, ఐసీయూ వార్డుల్లోనూ తమ స్మార్ట్ ఫోన్లో క్యాండీ క్రష్ గేమింగ్ ఆడుతూ కాలక్షేపం చేస్తున్నారు. శనివారం రాత్రి సుమారు 8:40గంటల ప్రాంతంలో ఆయా గ్రామాల నుండి పెద్ద ఎత్తున రోగులు వైద్యం కోసం వచ్చినప్పటికీ ఇద్దరు మహిళ వైద్యులు వైద్యం అందిస్తున్నారు . మరో వైద్యురాలు తన స్మార్ట్ ఫోన్లో క్యాండీ క్రష్ గేమ్ ఆడుతూ లీనమైపోయింది ఇతర క్యూ లైన్ లో ఉన్నప్పటికీ సెక్యూరిటీ గార్డు ద్వారా రోగులను బయట నిలిపి తాను మాత్రం కాలక్షేపం చేస్తూ ఉండిపోయింది. మరి కొంతమంది కిందిస్థాయి వైద్య సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్న తనకేమి పట్టనట్లు వ్యవహరించడంతో పక్కనే ఉన్న రోగులు అవాక్కయ్యారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ తరచూ ఆసుపత్రికి డుమాల్ కొడుతూ పర్యవేక్షణ చేయకపోవడంతోనే తన కిందిస్థాయి వైద్యులు తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ రోగుల పట్ల దుర్గా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ తనిఖీ చేసిన రోజే జిల్లా ఆస్పత్రిలో ఈ విధమైన నిర్లక్ష్యం కనిపించడం గమనార్హం.

## ఐఏఎస్‌లకు అదనపు బాధ్యతలు

**కలంజ్యోతి, హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. పలువురు ఐఏఎస్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పజెప్పింది. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్ కె. శశాంకను టీజీఐఐసీఈ వీసీ, ఎండీగా, టూరిజం శాఖ ఎండీ వల్లూరి క్రాంతిని గనులు, భూగర్భ శాఖ డైరెక్టర్‌గా, సెర్ప్ అడిషనల్ సీఈఓ కాత్యాయనీ దేవికి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పజెప్పింది. ఖమ్మం మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ మహేందర్‌రెడ్డిని ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ రంగారెడ్డి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 మంది డీఎస్పీలు, హైదరాబాద్ జంటనగరాల్లో భారీగా ఏసీపీలను బదిలీ చేస్తూ.. డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి

### బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**కలంజ్యోతి, నిర్మల్ :** పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని బీజేపీ సభా పక్ష నేత నియోజకవర్గ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్కే కన్వెన్షన్ హాల్‌లో ఇటీవల నూతనంగా ఎన్నికైన నిర్మల్ ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. సమాజంలో పాత్రికేయుల వృత్తి ఎంతో గౌరవప్రదమైందని ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని అన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులచే ఆయన ప్రమాణస్వీకారం చేయించి కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

**ప్రభుత్వ సహకారం అందిస్తాం: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరిరావు**

ప్రభుత్వపరంగా పాత్రికేయులకు అందే పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి ఘనంగా సన్మానించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా రాసం శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా బాస లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులుగా రాంపెల్లి నరేందర్, పూసాల పోశెట్టి, యోగేష్, ఇఫ్తేకర్ అహ్మద్, కోశాధికారిగా కోడూరు సందీప్, సాహ కోశాధికారిగా రామెల్ల రాజేశ్వర్, సాంస్కృతిక కార్యదర్శిగా బొడ్డు వేణుగోపాల్ గౌడ్, కార్యదర్శులుగా మండాజీ మారుతి, బొద్దుల భాను, వసీవుల్లా ఖాన్, ప్రచార కార్యదర్శిగా శివకుమార్, కార్యనిర్వహణ కార్యదర్శిగా జగన్నాథం శ్రీనివాసా చారి, సంయుక్త కార్యదర్శిగా వాకులాభరణం ప్రశాంత్, కార్యవర్గ సభ్యులుగా జల్ద మనోజ్, బత్తూరికైలాస్, చందుల సాయన్న, పసుపుల రాజేష్, మోసిన్ బిన్ మహమ్మద్, గౌరవ సభ్యులుగా ధర్మపురి శ్రీనివాస స్వామి, కొండూరి రవీందర్, వెంకగారి భూమయ్య, రామ్ మహేందర్, మహేష్ రావు, గుమ్ముల అశోక్, రామేశ్వర్, ఎమ్మే వసీం, ముఖిమ్ ఎన్నికయ్యారు. వీరిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమన్ అలీ, పెన్షనర్ సంఘ జాతీయ నేత ఎంసీ లింగన్న, సభ్యులు, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మురళీధర్ సీనియర్ వైద్యులు చక్రధారి, రమేష్ రెడ్డి, చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం, కర్ర సంఘం, టీఎన్జీవోల సంఘం, కిరాణా అసోసియేషన్, ఉపాధ్యాయ సంఘం నేతలు, వివిధ కుల సంఘ సభ్యులు పలువురు ఘనంగా సన్మానించారు.



## రేవంత్ కలకాలం సీఎంగా ఉండాలి

### కాంగ్రెస్ నేత కొండ మురళి

**కలంజ్యోతి, హైదరాబాద్ :** పార్టీలో ప్రశాంతంగా పని చేసుకుంటూపోతోన్న తనను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయవద్దని కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పార్టీ నేతలను హెచ్చరించారు. తానుచావుకు కూడా భయపడే వ్యక్తి కాదని పరోక్షంగా సొంత పార్టీలోని ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులకు సవాల్ విసిరారు.ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ లో నేతల మధ్య తలెత్తిన వర్గ విబేధాలను వివరించేందుకు శనివారం ఆయన గాంధీ భవన్‌లో పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవిని కలిశారు. ఉమ్మడి జిల్లా పార్టీలోని విబేధాలు, జరుగుతోన్న తాజా పరిణామాలపై క్రమశిక్షణ కమిటీకి మొత్తం ఆరు పేజీలతో కూడిన లేఖను అందజేశారు. అనంతరం గాంధీభవన్ నుంచి బయటకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో జరుగుతోన్న పరిణామాలపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవికి అన్ని విషయాలు వివరించానని అన్నారు. తనను ఎవరూ ఎలాంటి ప్రశ్నలు అడగలేదని చెప్పారు. కాంగ్రెస్ పెద్దలంటే తనకు అపారమైన గౌరవం ఉందన్నారు. భారతదేశంలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా గెలిచిన వ్యక్తిని తానేనని అన్న విషయం గుర్తించుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి కలకాలం సీఎంగా ఉండాలని కోరుకునే వ్యక్తి తానని పేర్కొన్నారు. బీసీలకు న్యాయం చేసే పనిలో తాను నిత్యం బిజీగా ఉంటానని తెలిపారు.రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తన ముందు ఉన్న లక్ష్యమని స్పష్టం చేశారు.

## త్వరలో స్టార్ లింక్ సేవలకు అనుమతి

**న్యూ ఢిల్లీ :** భారత్ లో స్టార్ లింక్ ఎదురుచూపునకు తెరపడబోతుంది. త్వరలోనే సేవలకు సంబంధించి తుది ఆమోదం లభించనుందని శనివారం ఉన్నతాధికార వర్గాలు తెలిపాయి. ఎలోన్ మస్క్ సంస్థ త్వరలోనే రెగ్యులేటరీ నుంచి తుది ఆమోద లేఖను పొందే అవకాశం ఉందన్నారు. తుది ఆమోద లేఖకు సంబంధించిన ప్రోఫార్మా కూడా సిద్ధమైందన్నారు. కాగా సేవల ఆమోద లేఖ అందిన తరువాత ఈ సంస్థ తన గ్రౌండ్ స్టేషన్ ను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇందుకు సమయం పట్టే అవకాశం ఉందన్నారు. యూటెల్ (భారతీ ఎయిర్ టెల్), జియోల తరువాత మూడో అనుమతి పొందిన శాటిలైట్ బేస్డ్ సంస్థగా ఎలోన్ మస్క్ సంస్థ అవతరించనుంది. కాగా గ్రౌండ్ స్టేషన్ ఏర్పాటు కోసం నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ పొందాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆ తరువాత మౌలిక సదుపాయాల ఏర్పాటుకు సమయం పట్టే అవకాశం ఉందని వెల్లడించారు. మస్క్ సంస్థ స్టార్ లింక్ ఇటీవలే బంగ్లాదేశ్ , భూటాన్ లలో కూడా తన ఉపగ్రహసేవలను ప్రారంభించింది. అయితే ధర ఎంత ఉంటుందన్న దానిపై ఇంకా స్పష్టత రాలేదు. తొలిసారి కనెక్షన్ తీసుకునే వారు రూ. 3వేల వరకు ఖర్చు చేయాల్సి రావచ్చని తెలుస్తుంది.



Cinema
కలంజ్యోతి
ఆదివారం 29.06.2025



# ముందుగానే డీల్ కుదుర్చుకుందాం!

నటిగా, నిర్మాతగా రాణిస్తూనే అందం, ఆరోగ్యం గురించి సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకుంటుంటారు సమంత. ఫిట్‌నెస్ విషయంలో మానసికంగానే కాదు, శారీరకంగా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారు. ఇటీవల ఓ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. నటి శ్రీలీలతో కలిసున్న ఫొటోలపై పలువురు నెటిజన్లు 'సన్నగా అయిపోయావు, అనారోగ్యంగా కనిపిస్తున్నావు' అంటూ కామెంట్లు చేశారు. దీనిపై సమంత ఇన్‌స్టా స్టోరీలో ఒక వీడియో షేర్ చేసి నెటిజన్లకు ఓ సవాలు విసిరారు. దాన్ని పూర్తి చేయని పక్షంలో తనని ఆ విధంగా కామెంట్ చేయొద్దన్నారు. ఇందులో ఆమె జిమ్‌లో పుల్ అప్స్ చేస్తూ కనిపించారు. 'డీల్ కుదుర్చుకుందాం. ముందుగా మీరు ఇందులో నేను చేస్తున్న విధంగా కనీసం మూడు పుల్ అప్స్ చేసేవరకూ సన్నబడ్డావు, ఆరోగ్యం బాలేదా లేదా ఇతర చెత్త కామెంట్స్ నాపై చేయొద్దు' అని సమంత రాసుకొచ్చారు.

